ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 360 | పేజీలు: 6 | వెల: రూ.3/- | గురువారం 9 ఏప్రిల్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# ఇరాన్‌తో యుద్ధానికి పక్షం విరామం

## 15 రోజుల సీజ్‌ఫైర్ ప్రకటించిన ట్రంప్

## హర్మూజ్‌పై సుంకాలు విధింపును సమర్థించుకున్న ఇరాన్





**వాషింగ్టన్, ఏప్రిల్ 8 (ప్రభాత ఉదయం)**

గత 40 రోజులుగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. అమెరికా-ఇరాన్ మధ్య రెండు వారాల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఇరాన్‌పై దాడులను రెండు వారాల పాటు ఆపేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు.

ఇరాన్ -అమెరికా, ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధం తాత్కాలికంగా నిలిచిపోయింది. ఇరాన్, అమెరికాల మధ్య 15 రోజుల సీజ్ ఫైర్ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంపై ట్రంప్ తన సొంత సోషల్ మీడియా 'ది ట్రూత్'లో వరుస పోస్టులు పెడుతున్నారు. తాజాగా, 'ప్రపంచ శాంతికి ఇది గొప్ప రోజు. ఇరాన్‌తో పాటు ఇతర దేశాలు కూడా శాంతి కోరుకుంటున్నాయి. హోర్ముజ్ జలసంధిలో ట్రాఫిక్ క్లియరెన్స్‌కు సహకరిస్తాం' అని రాసుకొచ్చారు. అమెరికా సీజ్ ఫైర్ నిర్ణయానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు తెలిపింది. లెబెనాన్

విషయంలో మాత్రం వెనక్కు తగ్గేది లేదని స్పష్టం చేసింది. ఇరాన్, అమెరికా దేశాల మధ్య సీజ్ ఫైర్ ఒప్పందం జరిగినా కూడా హోర్ముజ్ విషయంలో ఇరాన్ మాత్రం వెనక్కు తగ్గటం లేదు. ఇప్పటికీ ఇరాన్ నియంత్రణలోనే హోర్ముజ్ జలసంధి ఉంది. హోర్ముజ్‌లో షిప్పుల నుంచి ఇరాన్ భారీ మొత్తంలో టోల్ వసూలు చేస్తోంది. టోల్ ఫీజు ఆదాయాన్ని పునర్నిర్మాణానికి ఖర్చు చేస్తామని ..మిగతా 2లో

## ఇరాన్ నుంచి సురక్షితంగా వీడండి

### భారత ప్రజలకు కేంద్రం అడ్వయిజరీ


EMBASSY OF INDIA
TEHRAN
ADVISORY
08 April 2026

In continuation of the advisory of 07 April 2026, and in light of recent developments, Indian nationals still in Iran are strongly advised to expeditiously exit Iran, in coordination with the Embassy and using the routes suggested by the Embassy.

2. It is again reiterated that there should be no attempt to approach any international land border without prior consultation and coordination with the Embassy.

3. The Embassy's emergency numbers are below.



## ఖర్చుగా కాదు... భాగస్వామ్యంగా చూడండి

### ప్రాధాన్య రంగాలను మీరే ఎంచుకోండి...

### అవసరమైన సహకారం మేం అందిస్తాం...

### కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత ఉదయం)**

సమాజాభివృద్ధికి చేసేది ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సీఎస్ఆర్ నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీలు సీఎస్ఆర్‌కు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని తెలియజేశారు. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని సూచించారు. ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం ఉన్న వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను వారు అందిపుచ్చుకునేలా తయారు చేయగలమని సీఎం అన్నారు. విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్ నగరంలోనే 44 శాతం ఉన్నారని.. వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను ..మిగతా 2లో

## బేగంపేటలో పైలట్ శిక్షణా విద్యార్థినిపై అత్యాచారం

### శిక్షణ పొందుతున్న విద్యార్థినిపై అదే సంస్థలో పనిచేస్తున్న నసీముద్దీన్ అత్యాచారం

### గతేడాది జనవరిలో తొలిసారి అత్యాచారం

### ఫొటోలు, వీడియోలను చూపించి బెదిరిస్తూ పలుమార్లు..



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్‌లోని బేగంపేటలో ఒక పైలట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. శిక్షణ ఇచ్చే ఉపాధ్యాయుడే విద్యార్థినిపై అఘాయిత్యానికి ఒడిగట్టడం విచారకరం. వివరాల్లోకి వెళితే... బేగంపేటలో ఉన్న పైలట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందుతున్న ఓ యువతిపై అదే సంస్థలో పనిచేస్తున్న నసీముద్దీన్ అనే వ్యక్తి అఘాయిత్యానికి ..మిగతా 2లో

## ఆదిలాబాద్‌లో అతిపెద్ద విమానాశ్రయం నిర్మాణం

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

### ఎయిర్‌పోర్టులపై వస్తున్న అన్ని డిమాండ్లను పరిశీలిస్తున్నామన్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

### ఫీజబులిటి ఉన్న చోట ఎయిర్‌పోర్టులు నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడి

### ఆదిలాబాద్‌లో పెద్ద ఎయిర్‌పోర్టు నిర్మించాలని కేంద్రం భావిస్తోందన్న కేంద్రమంత్రి



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత ఉదయం)**

మామునూరు ఎయిర్‌పోర్టుకు మరో మూడు నెలల్లో శంకుస్థాపన చేయాలని భావిస్తున్నట్లుగా కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. తెలంగాణలో ఎయిర్‌పోర్టులపై వస్తున్న అన్ని డిమాండ్లను పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు. ఫీజబులిటీ ఉన్న చోట ఎయిర్‌పోర్టులు నిర్మించేందుకు సిద్ధంగా ..మిగతా 2లో

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై తీర్పు వాయిదా


### జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ

### విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం

### తీర్పును 22కు వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత ఉదయం)**

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పును ..మిగతా 2లో





## పశ్చిమబెంగాల్‌లో ఎన్నికల హడావుడి

### భవానీపూర్‌లో మమత నామినేషన్

### భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు

**కోల్‌కతా, ఏప్రిల్ 8 (ప్రభాత ఉదయం)**

పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల హడావుడి నెలకొంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన సొంత నియోజకవర్గం భవానీపుర్ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. తన జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైందని ఈ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించారు. నామినేషన్ వేయడానికి ముందు ఖాళీఘాట్‌లోని నివాసం నుంచి అలీపుర్ సర్వే భవనం వరకు ఆమె రోడ్‌షో నిర్వహించారు. ఈ క్రమంలో ఆమె మద్దతుదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఆమె ఇక్కడ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆ తర్వాత ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. 'నేను పుట్టింది, పెరిగింది భవానీపుర్‌లోనే. నా ..మిగతా 2లో



## రాఘవ్ చడ్డా కొత్త రాజకీయ పార్టీ?

### మరో రాజకీయ పార్టీలో చేరడం కంటే సొంత పార్టీని ప్రారంభించాలని సూచించిన యూజర్


**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 (ప్రభాత ఉదయం)**

ఆమ్ ఆద్మీ పార్టీ నేత రాఘవ్ చడ్డా కొత్త పార్టీ పెట్టబోతున్నారా? పార్టీతో విభేధాల నేపథ్యంలో రాఘవ్ చడ్డా కీలక వ్యాఖ్యలు చేశారు. మరో ..మిగతా 2లో

## ఓ తాగుబోతు డ్రైవర్ బీభత్సం

### మూడు కుటుంబాల్లో కడుపుకోత.. ర్యాష్ డ్రైవింగ్‌కు ముగ్గురు బలి

### ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు..మరో యువకుడు మృతి



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత ఉదయం)**

ఓ తాగుబోతు డ్రైవర్ సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. మూడు కుటుంబాల్లో కడుపుకోత పెట్టాడు. ముగ్గురు యువకులు దర్మరణం చెందారు. భవిష్యత్‌పై ఎంతో కలలతో ఇంజనీరింగ్‌లో అడుగు పెట్టిన ఇద్దరు విద్యార్థులు అసువులు బాసారు. వివరాల్లోకి వెళితే.. సాగర్ రోడ్డు ..మిగతా 2లో

# ఇరాన్‌తో యుద్ధానికి పక్షం విరామం



మొదటి పేజీ తరువాయి...

అంటోంది. పాకిస్థాన్ ప్రధాని సూచనల మేరకే గడువును పొడిగించినట్టు ట్రంప్ తెలిపారు. అయితే కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరాన్ అంగీకరించడం వెనుక చైనా కీలక పాత్ర పోషించిందని వార్తలు వస్తున్నాయి. 'కాల్పుల విరమణపై చర్చలు జరపడానికి టెహ్రాన్‌ను ఒప్పించడంలో చైనా ప్రమేయం ఉందా' అని విలేకరులు ప్రశ్నించినపుడు 'అవుననే అనుకుంటున్నా. నేను కూడా విన్నాను' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ఏడాది మే నెలలో చైనా పర్యటనకు ట్రంప్ వెళ్లబోతున్నారు. ఆ సమయం లోపునే ఈ యుద్ధం ముగిసిపోవాలని చైనా భావిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో పాకిస్థాన్, టర్కీ, ఈజిప్టు వంటి మధ్యవర్తుల ద్వారా ఇరాన్‌ను శాంతి మార్గం వైపు నడిపించడంలో చైనా నిశబ్దంగా పని చేసిందని వార్తలు వస్తున్నాయి. ఇరాన్ యుద్ధంలో బీజింగ్ పాత్రపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా జారీ చేయలేదు. నిజానికి ఈ యుద్ధం ఆగడం చైనాకు కూడా చాలా కీలకం. ఎందుకంటే చైనాకు ఇరాన్ ప్రధాన ఆయిల్ సరఫరాదారు. హోర్ముజ్ జలసంధి మూసి వేసి ఉండడం చైనా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలోనే శాంతి చర్చల విషయమై చైనా అధికారులు నేరుగా ఇరాన్ నాయకులతోనే సంప్రదింపులు జరిపినట్టు సమాచారం. ఏదేమైనా, భవిష్యత్తులో ప్రపంచ రాజకీయాల్లో చైనా ప్రభావం మరింత పెరుగుతుందనేందుకు ఈ పరిణామం కీలక సంకేతం.

# ఖర్చుగా కాదు... భాగస్వామ్యంగా చూడండి



మొదటి పేజీ తరువాయి...

వినియోగించుకుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలన్నారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఇప్పటి వరకు సరైన విధానం లేనందున తాము ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఇందుకు నియమించామని సీఎం తెలిపారు. కంపెనీల ప్రతినిధులు ఆయనతో సమన్వయం చేసుకొని తమకు ఆసక్తి ఉన్న విద్యా, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా దేనికైనా సీఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చని సీఎం తెలిపారు. ఇప్పటికే రహేజా గ్రూప్ రూ.50 కోట్లు, రాంకీ గ్రూప్ రూ.50 కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు విద్యాభివృద్ధికి కేటాయించేందుకు ముందుకు వచ్చాయని.. వారికి సీఎం అభినందనలు తెలిపారు. కంపెనీల ప్రతినిధులు స్పందిస్తూ సీఎస్ఆర్ నిధుల విషయంలో ఇప్పటి వరకు ఇలా ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపారు. ఈ విషయంలో చొరవ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. పాఠశాల విద్యా, ఆసుపత్రులు, వారసత్వ కట్టడాల పరిరక్షణకు వారు ఆసక్తి చూపారు.. సమావేశంలో రహేజా ఫౌండేషన్ నుంచి శ్రావణ్ కుమార్, రాంకీ ఫౌండేషన్ నుంచి దాక్షయణి ఆళ్ల, యశోద ఆసుపత్రి నుంచి డాక్టర్ గోరుకంటి సురేందర్ రావు, గోరుకంటి ఫల్గుణ్ రావు, మేఘా నుంచి సుధా రెడ్డి, అపోలో ఆసుపత్రి నుంచి అపర్ణా రెడ్డి, కామినేని భాస్కర్ రెడ్డి, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి శేఖర్ రెడ్డి, చీరాణాబావీ ఫౌండేషన్ నుంచి పగిడిపాటి దేవయ్య, రుద్రమదేవి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో అతిపెద్ద విమానాశ్రయం నిర్మాణం




మొదటి పేజీ తరువాయి...


ఉన్నామని వెల్లడించారు. అలాగే ఆదిలాబాద్, కొత్తగూడెం ఎయిర్‌పోర్టు ప్రతిపాదనలను కూడా పరిశీలిస్తున్నామన్నారు. ఆదిలాబాద్‌లో పెద్ద ఎయిర్‌పోర్టు నిర్మాణం : ఆదిలాబాద్‌లో సైనిక, పౌరుల అవసరాలకు అనుగుణంగా పెద్ద ఎయిర్‌పోర్టు నిర్మించాలని కేంద్రం భావిస్తోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇక్కడ సైన్యానికి శిక్షణతో పాటు సివిల్ ఏవియేషన్ అవసరాల కోసం వాడాలని రక్షణశాఖ మంత్రి చెప్పినట్లు గుర్తుచేశారు. ఈనెల 17న ఆదిలాబాద్ భూముల పరిశీలనకు అధికారులు వెళ్తారని, రక్షణశాఖ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేశాక తుది నిర్ణయం తీసుకుంటామని రామ్మోహన్ నాయుడు వివరించారు. ఇక్కడ రక్షణశాఖకు చెందిన 360 ఎకరాల భూమి ఉందని, రాష్ట్రప్రభుత్వం 450 ఎకరాలు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు.

"ఎంతోకాలం నుంచి కేవలం ఒక ఎయిర్‌స్ట్రిప్‌గా ఉండిపోయిన వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం సహకరించి భూమిని అప్పగించింది. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా తరఫున నిర్ణయం తీసుకుని ఒక మంచి ఎయిర్‌పోర్టును నిర్మించాలని అడుగులు వేస్తున్నాం. మరో మూడు నెలల్లో దానికి శంకుస్థాపన చేసే విధంగా చర్యలు చేపడుతున్నాం. గిరిజనులు ఎక్కువగా ఉండే ప్రాంతమైన ఆదిలాబాద్‌లో నూతనంగా ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలనేది చిరకాలంగా ఉన్న డిమాండ్. ఆదిలాబాద్‌లో పెద్ద ఎయిర్‌పోర్టును నిర్మించాలని నిర్ణయం తీసుకున్నాం. విమానాశ్రయాలపై వస్తున్న అన్ని డిమాండ్లను పరిశీలిస్తున్నాం. ఫీజబులిటీ ఉన్న చోట ఎయిర్‌పోర్టులు నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నాం."– రామ్మోహన్ నాయుడు, కేంద్రమంత్రి

**క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లాలని నిర్ణయం :**

భూసేకరణకు ఎలాంటి ఇబ్బందీ లేదని ఆదిలాబాద్ నేతలు చెపుతున్నారన్నారు. విమానాశ్రయానికి కావాల్సినటువంటి అన్ని అనుకూలతలు ఆదిలాబాద్‌లో ఉన్నాయని ఆయన వెల్లడించారు. పెద్దపల్లి జిల్లాలోని అంతర్గాం వద్ద ఎయిర్‌పోర్టు ప్రతిపాదనను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపించిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.





## ఓ తాగుబోతు డ్రైవర్ బీభత్సం

మొదటి పేజీ తరువాయి...

హస్తినాపురం వద్ద బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మద్యం మత్తులో కారు ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఓ వ్యక్తి.. ద్విచక్ర వాహనాన్ని, నడిచి వెళ్తున్న మరో యువకుడిని ఢీకొట్టాడు. వీరిని వంద మీటర్ల వరకు ఈడ్చుకెళ్లి కారు పల్టీ కొట్టింది. ఘటనలో ద్విచక్రవాహంపై వెళ్తున్న మహావీర్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు శివ, సందీప్ మృతి చెందారు. రోడ్డుపై నడిచివెళ్తున్న మరో యువకుడు కూడా మృతి చెందాడు. దీంతో కారు డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కళాశాల విద్యార్థులు ఆందోళనకు దిగారు. డ్రైవర్‌ను తమకు అప్పగించాలని విద్యార్థులు నినాదాలు చేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపు చేశారు. భారీగా పోలీసులు మోహరించడంతో పోలీసులకు విద్యార్థులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ప్రమాదం చేసిన వ్యక్తిని తమకు అప్పగించాలని విద్యార్థులు రోడ్డుపై ఆందోళనకు దిగారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఇరాన్ నుంచి సురక్షితంగా వీడండి భారత ప్రజలకు కేంద్రం అడ్వయిజరీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్8(ఆర్ఎన్ఎ):**

ఇరాన్‌లోని భారత పౌరులకు కేంద్రం మరోసారి అడ్వైజరీ జారీ చేసింది. వెంటనే ఆ దేశం నుంచి బయటపడాలని సూచించింది. ప్రస్తుత పరిణామాల దృష్ట్యా ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. రాయబార కార్యాలయాన్ని ముందుగా సంప్రదించకుండా.. ఏ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలోకి రావొద్దని పౌరులను హెచ్చరించింది. అలాగే కొన్ని హెల్ప్‌లైన్ నంబర్లను షేర్ చేసింది. ఇరాన్–అమెరికా (ఎసజీని–జాం) రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఈ సూచనలు జారీ కావడం గమనార్హం. నిన్న రాత్రి కూడా కేంద్ర విదేశాంగశాఖ అడ్వైజరీ జారీ చేసింది. అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించింది. ఇళ్లల్లోనే ఉండాలని, అన్ని విద్యుత్, సైనిక స్థావరాలు, బహుళ అంతస్తుల భవనాలకు దూరంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం యుద్ధం తాత్కాలికంగా ఆగడంతో స్వదేశానికి రావాలనుకునేవారికి ఇదొక అవకాశంగా మారింది. ఇరాన్‌లో ఉన్న భారతీయులకు ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరాన్‌లో ఉన్న భారతీయులు వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలని స్పష్టం చేసింది. అవసరమైతే భారత రాయబార కార్యాలయం సహాయం తీసుకోవాలని తెలిపింది. తాము సూచించిన మార్గాల్లో మాత్రమే దేశాన్ని వీడాలని ఎంబసీ ఆదేశించింది. ఎంబసీని సంప్రదించకుండా.. పర్మిషన్ తీసుకోకుండా అంతర్జాతీయ సరిహద్దుల వద్దకు వెళ్లరాదని హెచ్చరించింది. ఈ మేరకు ఎంబసీ బుధవారం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది.

## పశ్చిమబెంగాల్‌లో ఎన్నికల హడావుడి



మొదటి పేజీ తరువాయి...

జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైంది' అని వ్యాఖ్యానించారు. మొత్తం 294 స్థానాల్లోనూ టీఎంసీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు. ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్)లో భాగంగా.. పలువురి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడంపై మమత ఆందోళన వ్యక్తంచేశారు. 'ఓటర్ల జాబితా నుంచి అనేకమంది పేర్లను తొలగించడం నాకు చాలా బాధ కలిగిస్తోంది. ఓటరు తుది జాబితా ఇంకా ఎందుకు విడుదల చేయలేదో నాకు అర్థంకావడం లేదు. దీనికి వ్యతిరేకంగా మేం మళ్లీ కోర్టును ఆశ్రయిస్తాం' అని అన్నారు. భవానీపుర్ నుంచి మమత మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. దీదీకి కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గం నుంచి భాజపా తన అభ్యర్థిగా సువేందు అధికారిని బరిలోకి దింపింది. ఇక, బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు ఉండనుంది.

## రాఘవ్ చడ్డా కొత్త రాజకీయ పార్టీ?

మొదటి పేజీ తరువాయి...

రాజకీయ పార్టీలో చేరడం కంటే సొంత పార్టీని ప్రారంభించాలని ఓ యూజర్ సూచించగా, మంచి ఆలోచన (ఇంట్రెస్టింగ్ థాట్) అంటూ కామెంట్ చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వీడియోను పంచుకున్నారు. దీంతో రాఘవ్ చడ్డా కొత్త పార్టీ పెట్టనున్నారనే ఊహాగానాలకు మరింత ఆజ్యం పోసింది. ఇదిలా ఉండగా ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను పరోక్షంగా విమర్శించారు. "మాస్టర్ కంటే ఎప్పుడూ గొప్పగా రాణించవద్దు" అనే శీర్షికతో ఉన్న ఒక పుస్తక చిత్రాన్ని ఎంపీ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకున్నారు. అంతకుముందు రాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీ ఉపనేతగా రాఘవ్ చడ్డాను తొలగించింది ఆప్. ఆయన స్థానంలో మరో ఎంపీ అశోక్ మిత్తల్‌ను నియమించింది. ఆప్ నిర్వహిస్తున్న కార్యకలాపాలకు చడ్డా దూరంగా ఉంటుండటం, పార్టీ కార్యక్రమాలపై స్పందించకపోవడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. రాఘవ్ చడ్డా బీజేపీలో చేరనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తోన్న వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం తీవ్ర చర్చనీయాంశగా మారింది.

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై తీర్పు వాయిదా

మొదటి పేజీ తరువాయి...

ఈ నెల 22కు వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో అవకతవకలపై విచారణ నిమిత్తం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్‌లపై ఇప్పటికే కోర్టు వాదనలు విన్నది. బుధవారం తీర్పు వెలువరించాల్సి ఉండగా.. తీర్పును వాయిదా వేసింది. జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ ప్రభుత్వం 2024 మార్చి 14న జీవో 6ను జారీ చేసింది. దీన్ని సవాలు చేస్తూ భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్, ఐఏఎస్ మాజీ అధికారి ఎస్.కె.జోషిలు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెల్లుబాటుపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. అయితే, ఈ వ్యవహారంపై తీర్పును ధర్మాసనం ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది. కాళేశ్వరం అవకతవకలపై విచారణ కోసం 2024 మార్చి 14వ తేదీన ప్రభుత్వం జీవో నంబర్ 6ను జారీ చేస్తూ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. ఈ జీవోను సవాల్ చేస్తూ రాష్ట్రంలోని పలువురు కీలక నేతలు, అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చేపట్టిన విచారణ ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని పిటిషనర్లు పేర్కొన్నారు. తమపై అభియోగాలు మోపే ముందు, తమ వాదనలను కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపించారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా విచారణ సాగుతోందని వారు కోర్టుకు విన్నవించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలను వెలికితీసేందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కమిషన్ తన నివేదికను అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగానే సిద్ధం చేసిందని కోర్టుకు తెలిపింది. విచారణలో భాగంగా పిటిషనర్లందరికీ నోటీసులు ఇచ్చి, నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్తున్నామని, కాబట్టి ఈ పిటిషన్లను కొట్టివేయాలని ప్రభుత్వం కోరింది. చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని బెంచ్ ఇరుపక్షాల వాదనలను సుదీర్ఘంగా విన్న తర్వాత, నేడు వెలువరించాల్సిన తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

## బేగంపేటలో పైలట్ శిక్షణా విద్యార్థినిపై అత్యాచారం

మొదటి పేజీ తరువాయి...

పాల్పడ్డాడు. కేరళకు చెందిన నిందితుడు, గతేడాది జనవరిలో శిక్షణ ఇస్తాననే సాకుతో ఆమెపై అత్యాచారం చేశాడు. మొదటిసారి అఘాయిత్యం చేసిన సమయంలో ఆ దృశ్యాలను ఫొటోలు, వీడియోలు తీసిన నిందితుడు, వాటిని సోషల్ మీడియాలో పెడతానని బాధితురాలిని బ్లాక్‌మెయిల్ చేశాడు. ఈ వీడియోలను అడ్డం పెట్టుకుని ఆమెపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. నిందితుడి వేధింపులు భరించలేకపోయిన బాధితురాలు ఎట్టకేలకు బేగంపేట పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఈ వేధింపుల్లో దమ్మాయిగూడకు చెందిన సల్మాన్ అనే వ్యక్తి కూడా నిందితుడికి సహకరించినట్లు బాధితురాలు పోలీసులకు తెలిపింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రధాన నిందితుడు నసీముద్దీన్‌ను అరెస్టు చేశారు. ప్రస్తుతం ఈ కేసులో విచారణ కొనసాగుతోంది.

# ఉద్యాన ఆధారిత అంకుర పరిశ్రమలకు ఉజ్వల భవిష్యత్తు

**ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ డి. రాజి రెడ్డి**

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 8(ప్రభాత ఉదయం)**



ఉద్యాన ఆధారిత ఉత్పత్తులకు డిమాండ్ భారీగానే పెరుగుతున్న నేపథ్యంలో ఉద్యాన అంకుర పరిశ్రమలకు ఉజ్వల భవిష్యత్తు ఉందని శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ డి.రాజి రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ లోని ఉద్యాన కళాశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన హార్టికల్చర్ ఎంటర్ప్రెన్యూర్షిప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వ్యవసాయ పంటల వినియోగం, అవసరాలు కూడా రోజురోజుకు తగ్గుతుండడం, ఉద్యాన పంటల్లో పారిశ్రామికీకరణ కు ఎక్కువగా అవకాశాలు ఉన్న నేపథ్యంలో ఉద్యాన ఆధారిత పరిశ్రమల కు, వాటి ఉత్పత్తులకు భవిష్యత్తులో మంచి డిమాండ్ ఉంటుందని, ఈ దిశగా ఎన్ని పరిశ్రమలు ఉన్న ఉపాధి, లాభాలు కచ్చితంగా ఉంటాయని ఆయన అన్నారు. అలాగే ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, రిమోట్ సెన్సింగ్, జిఐఎస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లెర్నింగ్, హైడ్రోపోనిక్స్, బయోటెక్నాలజీ వంటి రంగాలు ఉద్యాన పంటల్లో లాభసాటిగా మార్చేందుకు ఉపయోగపడతాయ ని, పారిశ్రామికరణకు అవకాశాలు ఉన్నాయని డాక్టర్ రాజి రెడ్డి అన్నారు. విద్యార్థులు నైపుణ్యం పెంచుకుంటే ప్రపంచమే భవిష్యత్తు కెరీర్ కు ఉంటుందని, ఆధునిక నైపుణ్యత పెంచుకునే దిశగా విద్యార్థులు సిద్ధం కావాలని ఆయన అన్నారు. శిక్షణ కార్యక్రమం డైరెక్టర్ డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి అంశంపై అవగాహన ఏర్పరచుకుని క్షుణ్ణంగా అధ్యయనం చేస్తే భవిష్యత్తుకు డోకా ఉండదని తెలిపారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్టర్ డాక్టర్ భగవాన్, హార్టికల్చర్ డీన్ డాక్టర్ జే. చీనా, కళాశాల అసోసియేట్ డాక్టర్ పి.ప్రశాంత్, కన్సల్టెంట్ డాక్టర్ వీరాంజనేయులు, ప్రొఫెసర్ పిడిగం సైదయ్య, కళాశాల ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పత్తిరాజు, పంబాల రాజుల కృషి

**ఎస్సీఆర్పీఎస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడిగా పత్తిరాజు,నేషనల్ అంబేడ్కర్ సేన రాజేంద్రనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ గా పంబాల రాజు,ల నియామకం పట్ల బీజేపీ నాయకుల హర్షం..**

**రాజేంద్రనగర్,ఏప్రిల్08(ప్రభాత ఉదయం)**

నిరంతరం బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి శ్రమించే నాయకులు పత్తిరాజు,పంబాల రాజులకు తగిన గుర్తింపు లభించడం సంతోషంగా ఉందని గోల్కొండ-గోషామహల్ ఇంచార్జ్ వై.శ్రీధర్ అన్నారు.బీజేపీ పార్టీలో ఉత్సాహంగా పని చేస్తూనే బడుగు,బలహీన వర్గాల కోసం వారు తమ సేవలను అందిస్తున్నారన్నారు. ఎస్సీఆర్పీఎస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడిగా పత్తిరాజు,నేషనల్ అంబేడ్కర్ సేన రాజేంద్రనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ గా పంబాల రాజు,లను నియమించడం పట్ల బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు రాజేంద్రనగర్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు పత్తిరాజు,పంబల రాజు,లను సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజల కోసం నిరంతరం శ్రమించే ఈ ఇరువురు నాయకులకు తగిన గుర్తింపు లభించిందని అన్నారు.అలాంటి నాయకులు బీజేపీ పార్టీలోనూ క్రియాశీలకంగా సేవలు అందిస్తున్నారని అన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ మరింత గుర్తింపు తెచ్చుకోవాలని,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు జి.బాబురావు,భీమయ్య,పెంటయ్య, ఎన్.రవీందర్,జ్ఞానేశ్వర్,ఎన్.స్వామి,రఘుమారెడ్డి,జ్ఞానేశ్వర్,రాములు,నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్,అనీస్,బి.రాజు,కార్యకర్తలు పాల్గొని సన్మానించారు.

## కల్తీ బేకరీ ఉత్పత్తుల తయారీ కేంద్రంపై పోలీసుల దాడులు

**రెండు లక్షల సరుకులు స్వాధీనం.. నలుగురు నిందితుల అరెస్ట్..**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 08 (ప్రభాత ఉదయం)**



కల్తీ ఆహార ఉత్పత్తులు,పదార్థాలు ప్రజల ప్రాణాలను హరిస్తున్నాయి.సంబంధిత అధికారుల పర్యవేక్షణ, నిఘా లోపాన్ని ఆసరాగా చేసుకుని గ్రేటర్ పరిధిలో కల్తీ,నకిలీ ఆహార ఉత్పత్తి కేంద్రాలు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి.హానికరమైన రసాయన పదార్థాలు,నాణ్యతలేని,అపరిశుభ్రమైన పదార్థాలతో తయారు చేసిన ఆహార ఉత్పత్తులతో క్యాన్సర్ వంటి భయంకరమైన వ్యాధులు,కాలేయ సంబంధిత వ్యాధులు,ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం లేకపోలేదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.నకిలీ పదార్థాలతో ప్రజలకు నిలువునా మోసగించడమే కాకుండా వారి ప్రాణాలతో చలగాటమాడుతున్నారు.అయితే సంబంధిత అధికారులు కల్తీ ఆహార తయారీ కేంద్రాలు,విక్రయ కేంద్రాలపై నిఘా పెట్టకపోవడం,పర్యవేక్షణ లేకపోవడంతో ప్రస్తుతం మార్కెట్లో విక్రయిస్తున్న 50శాతం ఉత్పత్తులు కల్తీవే అని తెలుస్తున్నది.

**కల్తీ బేకరీ కేంద్రాలపై దాడులు..**

నగర ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ఎలాంటి అనుమతులు లేకుండా కల్తీ బేకరీ ఉత్పత్తులు,అపరిశుభ్రంగా తయారు చేస్తున్న నాలుగు పరిశ్రమలపై మైలార్ దేవ్ పల్లి పోలీసులు దాడులు చేశారు.సిఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం..కాటేదాన్ పారిశ్రామిక వాడలో మారుతి ఫుడ్స్ పేరుతో సత్యజీ కుర్ కురే,పోలో రింగ్స్ లను అపరిశుద్ర వాతావరణంలో తయారు చేస్తున్నాడు.15వేల విలువచేసే సరుకులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.మైలార్ దేవుపల్లి చౌరస్తాలో ఇండియనా బేకరీ అండ్ స్వీట్ హౌస్ ను అతర్ రెహమాన్ నిర్వహిస్తున్నాడు.కుళ్లిపోయిన పదార్థాలతో స్వీట్స్,బేకరీ ఉత్పత్తులను తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.15వేల విలువచేసే ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. లక్ష్మీగూడలో కృష్ణ ఫుడ్ ప్రొడక్ట్స్ పేరుతో కృష్ణారాణి దాస్ మిక్షర్ పరిశ్రమను ఏర్పాటు చేశాడు.ఎలాంటి అనుమతులు లేకుండా రసాయనాలు వాడి మిక్షర్ ను తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పదివేల రూపాయల విలువచేసే సరుకును స్వాధీనం చేసుకున్నారు.లక్ష్మీగూడలో బిఎస్ ఫుడ్స్ పేరుతో మిల్ మేకర్స్ నల్లీలు,పాపడాలు,రింగ్స్ తయారు చేస్తున్నాడు.సుమారు లక్షన్నర విలువ చేసే సరుకులను స్వాధీనం చేసుకున్నారు.నకిలీ ఆహార పదార్థాలు తయారు చేస్తున్న నలుగురు యజమానులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

## సోయాబీన్ పంట పరిశోధనలు, సాగుపై వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రారంభమైన మూడు రోజుల వార్షిక సమావేశాలు







**రెండో రోజు సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరైన వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్రమోహన్**

**2047కల్లా సోయాబీన్ లో 40మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధించాలనే లక్ష్యం..**

**సోయాబీన్ ఉత్పాదకతలో అగ్రస్థానంలో తెలంగాణ..**

**రాజేంద్రనగర్,ఏప్రిల్08(ప్రభాత ఉదయం)**

సోయాబీన్ పంటపై 56వ అఖిలభారత సమన్వయ పరిశోధన పథకం వార్షిక సమావేశాలు.. హైదరాబాదులో నిర్వహిస్తున్నారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం,ఇండోర్ లోని జాతీయ సోయాబీన్ పరిశోధనా సంస్థ సంయుక్తంగా ఈ సమావేశాలను నిర్వహిస్తోంది.ఈ సమావేశాల రెండవ రోజున రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్రమోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని, అలాగే సోయాబీన్ పంట విస్తీర్ణం పెంపునకు కూడా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని వివరించారు.పంటల మార్పిడిలో భాగంగా ప్రత్యామ్నాయ పంటగా సోయాబీన్ సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.సోయాబీన్ పంట ఉత్పాదకతలో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉన్నప్పటికీ,పంట విస్తీర్ణంలో కొంత వెనుకబడి ఉందని,2047 కల్లా సోయాబీన్ విస్తీర్ణం కూడా గణనీయంగా పెంచేందుకు తగిన కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.సోయాబీన్ పంటలో అధిక దిగుబడి,ఉత్పాదకత నిచ్చే వంగడాల రూపకల్పన జరగాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.తద్వారా రైతులకు ఆదాయం పెరగడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. అలాగే వాతావరణ మార్పులను తట్టుకునే వంగడాల అభివృద్ధి ఎంతో అవసరమని,అధిక నీటి ఒత్తిడిని తట్టుకునే రకాల రూపకల్పన కూడా సోయాబీన్ లో అవసరం ఉందని ఆయన వివరించారు.ఈ మూడు రోజుల సమావేశాల్లో వచ్చే సూచనలను రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తుందని చెప్పారు.సోయాబీన్ అఖిల భారత సమన్వయ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ కేహెచ్ సింగ్,ప్రాజెక్ట్ పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ప్రపంచంలో సోయాబీన్ విస్తీర్ణం ఉత్పత్తిలో భారతదేశం ఐదవ స్థానంలో ఉందని, అయితే,ఉత్పాదకతలో మాత్రం వెనకబడి ఉందని తెలిపారు.సోయాబీన్ పంట సాగులో 1999వ సంవత్సరం గోల్డెన్ పీరియడ్ అని చెప్పవచ్చని, ఆ ఏడాది ఎంతో పురోగతిని సాధించినట్లు వివరించారు. సోయాబీన్ సాగులో అనేక ఒడిదుడుకులు ఉన్నాయని,ఒక స్థిరత్వాన్ని చేరుకోలేకపోతున్నట్లు తెలియజేశారు.సోయాబీన్ ఉపఉత్పత్తులను కేవలం పశు దానాగా మాత్రమే వాడుతున్నారని,అయితే ఇది ప్రోటీన్ రూపంలో ఆహారంగా పొందడానికి అనుకూలమని,ఇందులో ఎన్నో పోషకాలు ఉన్నాయని ఆయన తెలిపారు.సోయాబీన్ పంట సాగు వల్ల భూసారం పెరగడమే కాకుండా,ప్రకృతి వైపరీత్యం తట్టుకునే సహజత్వాన్ని కలిగిన గుణం ఉందని వివరించారు.పంట విస్తీర్ణం పరంగా తెలంగాణ వెనుక బడి ఉన్నప్పటికీ,ఉత్పాదకతలో మాత్రం ముందంజలో ఉందని వివరించారు.2047 సంవత్సరాని కల్లా దేశంలో40 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించడమే కాకుండా,30 క్వింటాళ్ల ఉత్పాదకతను సాధించేందుకు లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు ఆయన తెలియజేశారు. సోయాబీన్ పంటపై జరుగుతున్న ఈమూడు రోజుల సమీక్ష సమావేశాలకు సంబంధించిన వివరాలను విశ్వవిద్యాలయం పరిశోధనా సంచాలకులు డాక్టర్ బలరాం వివరించారు.ఈ కార్యక్రమంలో భారతనూనెగింజల పరిశోధన సంస్థ సంచాలకులు డాక్టర్ ఆర్కే మాతూర్,మాజీ ఉపకులపతి ఎస్ కె.రావు తదితరులు పాల్గొన్నారు.దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన శాస్త్రవేత్తలు ఈ సమన్వయ పథకం వార్షిక సమావేశంలో పాల్గొంటున్నారు.ఈ సమావేశాలు రేపటితో ముగుస్తున్నాయి.



పత్యార రాజు ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు వై శ్రీధర్, తదితరులు

## ప్రత్యార రాజుకు సన్మాణం

**బుద్వేల్, ఏప్రిల్ 8 (ప్రభాత ఉదయం)**

షెడ్యుల్డు కులాల హక్కుల పోరాట సమితి (ఎస్సీఆర్పీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమితులైన రాజేంద్రనగర్ కు చెందిన పత్యార రాజు ను బుధవారం బీజేపీ గోల్కొండ గోషామహల్ ఇంచార్జి వై.శ్రీధర్ ఆధ్వర్యంలో సన్మానించారు. సాంఘీక సంక్షేమ కార్యక్రమాలలో అనేక సంవత్సరాల నుంచి చురుకుగా పాల్గొంటున్న సత్యార రాజు సేవలను అభినం దించారు. సత్యార్థ రాజు ను సన్మానించిన వారిలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, స్థానిక నాయకులు జి బాబురావు, భీమయ్య, పెంటయ్య, ఎన్ రవీందర్, జ్ఞానేశ్వర్, ఎన్ స్వామి, రఘు మారెడ్డి, రాములు, అనీస్, బి రాజు తదితరులు ఉన్నారు.




## ఈవీఎం గోదాంను పరిశీలించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 08 (ప్రభాత ఉదయం)**

మండల తహసిల్దార్ కార్యాలయం ఆవరణలోని ఈవీఎం గోదాంను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి పరిశీలించారు.బుధవారం ఈవీఎం గోదాంను నెలవారి తనిఖీలలో భాగంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం,వీవీప్యాట్ గోదాంను క్షుణ్ణంగా తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు.ఈవీఎంల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాశీ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు.ఈవీఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పటిష్ట నిఘా ఉంచాలన్నారు.కలెక్టర్ వెంట రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకటరెడ్డి,తహశీల్దార్,వేర్ హౌస్ ఇంచార్జి బొమ్మ రాములు,ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు ఉన్నారు.



## పౌల్ట్రీ రీసెర్చ్ స్టేషన్‌ను సందర్శించిన అంతర్జాతీయ ప్రతినిధుల బృందం

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 08 (ప్రభాత ఉదయం)**

పి.వి.నర్సింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయంలో ఉన్న రాజేంద్రనగర్ పౌల్ట్రీ రీసెర్చ్ స్టేషన్ ను బుధవారం 25మంది సభ్యులతో కూడిన అంతర్జాతీయ ప్రతినిధుల బృందం సందర్శించింది.నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో 'అగ్రికల్చరల్ వాల్యూ చైన్' పై జరుగుతున్న అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఈ పర్యటన జరిగింది.ఈ సందర్శనలో ఆసియా,ఆఫ్రికా ఖండాలకు చెందిన సుమారు 25దేశాల వ్యవసాయ అనుబంధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డైద కృష్ణ ప్రసాద్,ప్రొఫెసర్ అనిల్ పవన్ ప్రతినిధులకు పౌల్ట్రీ రీసెర్చ్ స్టేషన్‌లో జరుగుతున్న వివిధ పరిశోధనలు,అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు రామకృష్ణ అసోసియేట్ ప్రొఫెసర్ లు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాగ్దేవి పాఠశాలలో ఘనంగా ఘనంగా గ్రాడ్యుయేషన్ డే, ఇంగ్లీష్ ఎక్స్పో

**పటాన్ చెరు, ఏప్రిల్ 8 (ప్రభాత ఉదయం):**




విద్యార్థులకు తరగతోన్నతి లో భాగంగా నిర్వహించే గ్రాడ్యుయేషన్ డే బొల్లారం శ్రీ వాగ్దేవి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య నేర్చుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. సాయంత్రం నిర్వహించిన ఇంగ్లీషు ఎక్స్పో లో వివిధ తరగతుల విద్యార్థులు ప్రదర్శించిన ఇంగ్లీషు భాషా వచన కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు ఇంగ్లీషు భాష లో మాట్లాడుతూ చేసిన విన్యాత్న కార్యక్రమం సభికులను అలరించింది. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు ఎ ఉదయ్ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండ్ల మహేందర్ రెడ్డి, శ్రీ శ్లోక స్కూల్ నిర్వాహకులు కొత్వాల్ కృష్ణారెడ్డి, వశిష్ట పాఠశాలల నిర్వాహకులు లోకనాథం, సెయింట్ జాన్స్ స్కూల్ నిర్వాహకులు శ్రీనివాస్, బొల్లారం స్కూల్ నిర్వాహకులు ప్రభు కుమార్, వ్యాస పాఠశాల ప్రిన్సిపల్ గంగిరెడ్డి, గీతాంజలి రోబోటిక్ పాఠశాల నిర్వాహకులు కృష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె సైరన్ మోగించిన విద్యుత్ ఆర్టిసన్ ఉద్యోగులు

## విధులను బహిష్కరించి ఆందోళన బాట పట్టిన సిబ్బంది..

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 08(ప్రభాత ఉదయం)**

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిసన్ ఉద్యోగులు తమకు సమాన పనికి సమాన వేతనం కావాలంటూ ఆందోళన బాటపట్టారు.తెలంగాణ రాష్ట్రం విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిసన్ ఉద్యోగులు ఆరు ప్రధాన డిమాండ్లతో ఆందోళన బాట పట్టారు. విధులను బహిష్కరించి సమ్మెకు దిగారు. ఆర్టిసన్ ఉద్యోగులలో విద్యార్హతలను బట్టి ఉద్యోగుల కన్వర్షన్ చేయాలి,ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఏపీఎస్ఇబి సర్వీస్ రూల్స్ అంటే ప్రస్తుతం ఉన్న ఓ అండ్ ఎంసర్వీస్ రూల్స్ ను అమలు చేయాలి,2016డిసెంబర్ కన్నా ముందు నుండి విద్యుత్ సంస్థలో పనిచేస్తూ నేటికి అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారిని ఆర్టిసన్ ఉద్యోగులుగా గుర్తించాలి,విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న పీస్ రేట్ కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలి,2026 పిఆర్ సి వేతన సవరణ తక్షణమే అమలు చేయాలి,ఆరు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం యాజమాన్యం తక్షణమే అమలు చేయాలంటూ 10 యూనియన్లు జాయింట్ యాక్షన్ కమిటీగా తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీవిఏజెఏసి)గా ఏర్పడి ఆందోళన బాటపట్టారు.ఒకే సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు రెండు విధానాలు ఎందుకు అంటూ వారు ప్రశ్నించారు.రెగ్యులర్ ఉద్యోగులు చేస్తున్న ప్రతిపని ఆర్టిసన్ గా తాము కూడా చేస్తున్నామని అని పని ఒకటే అయినప్పుడు విధానాలు రెండు ఎందుకు అంటూ ప్రశ్నిస్తున్నారు. ఆర్టిసన్ వ్యవస్థ ఏర్పడినప్పుడు 2016డిసెంబర్ కటాఫ్ తేదీగా ప్రభుత్వం నిర్ణయించింది.ఏదైనా కారణాల వల్ల అంతకంటే మందుగా అవుట్సోర్సింగ్ కాంట్రాక్టర్ కార్మికులుగా



పనిచేస్తున్న వారు ఆర్టిసన్ గా నమోదు చేయించుకోలేకపోయారని కానీ వారిని కూడా ఆర్టిసన్ గా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నారు.గతంతో పోలిస్తే నేడు వినియోగదారులకు విద్యుత్ సరఫరా ఎంతో మెరుగుపడిందని,అది ఆర్టిసన్ ఉద్యోగుల పనికి నిదర్శనంగా పేర్కొన్నారు.ఎవరిని ఇబ్బంది పెట్టాలని తమ ప్రధాన ఉద్దేశం కాదని ప్రతి వినియోగదారుడు మాకు ఆప్తమిత్రుడు అని తెలిపారు.విద్యుత్ సంస్థ యాజమాన్యం మొండివైఖరి మరి ప్రభుత్వం మొండి వైఖరి వల్లనే తాము ఆందోళన బాట పట్టాల్సి వచ్చిందన్నారు.తమ డిమాండ్లను యాజమాన్యం ప్రభుత్వం ఆమోదం తెలిపేంతవరకు ఆందోళన విరమించేది లేదని వారు స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వం యాజమాన్యం మొండి వైఖరి అవలంబిస్తే రాష్ట్రం అంధకారంలోకి పోతుందంటూ ఆర్టిసన్స్ ఈ సందర్భంగా ఆర్టిసన్ జేఏసీ నాయకులు హెచ్చరిస్తున్నారు.సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండున్నరేండ్ల కాలంలో అనేకసార్లు వినతి పత్రాలు అందజేసినా ఫలితం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలని, అన్మ్యాన్డ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని, ఏపీఎస్ఈబీ రూల్స్ తక్షణమే అమలు చేయడంతోపాటు గృహజ్యోతి పథకం ద్వారా భారమైన బిల్లింగ్ కార్మికులను ఆదుకోవాలని, పీస్ రేట్ కార్మికులకు 30 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు.



### వరి ధాన్యం కొనుగోలు

# సజావుగా నిర్వహించాలి

**ఇతర రాష్ట్రాల ధాన్యం కొనుగోలు చేస్తే కఠిన చర్యలు.**

**కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ హెచ్చరిక**

**గద్వాల ప్రతినిధిఏప్రిల్ 8(ప్రభాత ఉదయం)**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నుంచి కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, అవకతవకలకు పాల్పడే వారిపై సస్పెండ్ వేటు తప్పదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హెచ్చరించారు. బుధవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో రబీ సీజన్ కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 87 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈనెల 9వ తేదీ నుంచి కొనుగోలు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. రైతులు తాము పండించిన ధాన్యంను తమ కల్లాల వద్దే బాగా ఆరబెట్టుకుని వస్తే కొనుగోలు కేంద్రాల వద్ద ప్రత్యేకంగా ఆరబెట్టే అవసరం ఉండదన్నారు. ఈ విషయంలో సంబంధిత ఏఈవోలు అన్నదాతలకు అవగాహన కలిగించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని, వివిధ రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా వరి ధాన్యం కొనుగోలు మరియు మిల్లులకు రవాణా చేసిన వివరాల రిజిస్టర్లో ప్రతి అంశాన్ని పూరించాలని ఆదేశించారు. ధాన్యం రకం, మిల్లుకు పంపిన తేదీ, తేమశాతం, తదితర వివరాలన్నీ పక్కాగా నమోదు చేయాలన్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేశాక వారికి 24 గంటల్లోనే డబ్బులు వచ్చేలా అవసరమైన ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నిర్దేశించిన క్వింటాళ్ల ధాన్యం మాత్రమే కొనాలని, ఇతర రాష్ట్రాల ధాన్యం కొనుగోలు చేస్తే బాధ్యులపై సస్పెండ్ వేటు తప్పదని హెచ్చరించారు. ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం రాకుండా జిల్లాలోని ఎనిమిది చెక్ పోస్టుల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసే ఫ్లెక్సీల పై జిల్లా, రాష్ట్రస్థాయి కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లను రాయించాలన్నారు. వేసవి నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులతో పాటు ఆయా కేంద్రాల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, పౌర సరఫరాల జిల్లా అధికారి స్వామి కుమార్, మేనేజర్ విమల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, తదితరులు పాల్గొన్నారు.



సైబరాబాద్ పోలీస్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ సమావేశం మాట్లాడుతున్న సీపీ ఇతర అధికారులు

# వంద కోట్ల టర్నోవర్‌తో అగ్రగామిగా సొసైటీ

**సైబరాబాద్ సీపీ డా.ఎమ్. రమేష్**

**శేరిలింగంపల్లి : ఏప్రిల్ 08, (ప్రభాత ఉదయం)**

సైబరాబాద్ పోలీస్ సిబ్బంది సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సైబరాబాద్ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ రాష్ట్రంలోనే అత్యంత పారదర్శకమైన సంస్థగా పేరుగాంచిందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎమ్. రమేష్ పేర్కొన్నారు. కమిషనరేట్ లోని ఆడిటోరియంలో నిర్వహించిన సొసైటీ మూడవ వార్షిక సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. రూ 100 కోట్ల టర్నోవర్ సోసైటీ సాగుతుంది. సమావేశం ప్రారంభంలో సెక్రటరీ ఎస్ బీ ఏడీసీపీ ఎస్. రవికుమార్ మాట్లాడుతూ, 1951లో కేవలం 10 రూపాయలతో హైదరాబాద్ రూరల్ జిల్లాలో ప్రారంభమైన ఈ సొసైటీ నేడు 100 కోట్ల టర్నోవర్‌కు చేరుకోవడం గర్వకారణమని తెలిపారు.ఉపాధ్యక్షురాలు, అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ గత ఆర్థిక సంవత్సరపు ప్రగతి నివేదికను సమర్పించారు. 681 మంది సభ్యులకు 8.5 శాతం వడ్డీతో రూ. 43.09 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. 93 మంది పోలీసు సభ్యులకు చెందిన 105 మంది పిల్లలకు 9.65 లక్షల రూపాయలు స్కాలర్‌షిప్‌ల పంపిణీ చేసినట్లు తెలిపారు. మరణించిన ఆరుగురు సభ్యుల కుటుంబాలకు అంత్యక్రియల నిమిత్తం తలా లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగిందని వివరించారు. మరణించిన నలుగురు సభ్యులకు సంబంధించిన రూ. 9.87 లక్షల రుణాన్ని పూర్తిగా మాఫీ చేయడం జరిగిందన్నారు. సభ్యుల పొదుపునకు తగిన గుర్తింపునిస్తూ ఈ ఆర్థిక సంవత్సరానికి గానూ 13 శాతం డివిడెండ్ ఇస్తున్నట్లు కోశాధికారి జి. మల్లేష్ ప్రకటించగా సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానాలను ఆమోదించారు. ఇన్కమ్ టాక్స్ నోటీసుల విషయంలో నిపుణుల సలహాలతో సమస్యను పరిష్కరిస్తామని సీపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ కోఆపరేటివ్ డిపార్ట్మెంట్ ప్రతినిధి టి. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



### ఆర్థిక సంక్షోభాల పట్ల

# మోదీ మౌనం వీడాలి

**సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 8(ప్రభాత ఉదయం)**

దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభాల పట్ల ప్రధాని నరేంద్ర మోడీ మౌనం విడాలని, తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక వాల్మీకి కమ్యూనిటీ హాల్లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ సభాధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభాలను నివారించడంలో దారుణంగా విఫలమైందని విమర్శించారు. ఇరాన్ పై సామ్రాజవాద అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న దాడుల పట్ల మౌనం వహిస్తూ బీజేపీ రాజ్యాంగ విలువలను కాల రాస్తున్నదని విమర్శించారు. వలసవాద సామ్రాజ్యవాద దాడులను వ్యతిరేకిస్తున్నామని ధైర్యంగా చెప్పలేని మోడీ ప్రభుత్వం, దేశ సార్వభౌమత్వం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. శ్రీరాం నాయక్, వెంకట్రాములు మాట్లాడుతూ... తెలంగాణ సమాజానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేరళకు వెళ్లి రేవంత్ రెడ్డి నాటకాలు ఆడితే రాష్ట్ర ప్రజలు ఒప్పుకోరన్నారు. వ్యవసాయ కూలీలకు రూ.12,000 కౌలు రైతులకు రూ.15000, మహిళలకు రూ. 2500, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం వంటి ఏ ఒక్క హామీని అమలు చేయని అసమర్ధ సీఎం, దేశానికి ఆదర్శంగా నిలిచిన కేరళ రాష్ట్రాన్ని విమర్శించడం సిగ్గుచేటని విమర్శించారు. హామీల అమలు చేయడం చేతకాక అవాస్తవాలు ప్రచారం చేస్తే ప్రజా పోరాటాల ద్వారా బుద్ధి చెబుతామన్నారు. కేరళ తరహాలో మొత్తం ప్రజానీకానికి ఉచిత విద్య అందించే దమ్ము ధైర్యం రేవంత్ రెడ్డి ఉందా అని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి, జిల్లా కమిటీ సభ్యులు జి రాజు, పరం జ్యోతి,వివి నరసింహ,మద్దిలేటి,ఈదన్న, నర్మదా, రమేష్, మండలాల కార్యదర్శులు విజయ్ కుమార్, రాముడు, నరసింహులు, నరేష్,మంచాల నరసింహ, వెంకటేష్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



### ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన

# వైద్య సేవలు అందించాలి

**మాతా, శిశు సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి.**

**ప్రైవేటు ఆసుపత్రుల్లో పేదలతో తక్కువ ఫీజులు తీసుకోవాలి**

**డాక్టర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 8(ప్రభాత ఉదయం)**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సహాయం అందించేందుకు డాక్టర్లు కృషి చేయాలని, నిబంధనల ప్రకారం బాధ్యతయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల నేపథ్యాన్ని పురస్కరించుకొని బుధవారం సేఫ్ మదర్ హుడ్ (సురక్షిత మాతృత్వం) కార్యక్రమాలు నిర్వహించగా, జిల్లాలోని అన్ని వైద్యశాలల డాక్టర్లు, ఇతర వైద్యాధికారులతో కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. అన్ని ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం రిజిస్టర్ కావాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట ప్రకారం నేరం కాబట్టి ప్రజలకు అవగాహన కలిగేలా ప్రతి ఆసుపత్రిలో బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఏటా పదివేలకు పైగా ప్రసవాలు జరుగుతుండగా ఇందులో సుమారు 5000 ప్రభుత్వ ఆసుపత్రిలలో జరుగుతున్నాయన్నారు. మిగిలిన వాటిలో 2500కు పైగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరుగుతుండగా, మరో 2500 పైగా ప్రసవాలు ఇతర ప్రాంతాల్లో జరుగుతున్నట్లు తెలిసిందన్నారు. గర్భిణి స్త్రీల వివరాలు ఆయా ప్రాంతాల్లోనే ఆశా, అంగన్వాడీ కార్యకర్తలకు తెలుస్తుంది కాబట్టి ప్రతి ఒక్క గర్భిణి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం చేసుకునేలా పెద్ద ఎత్తున అవగాహన కలిగించాల్సి ఉందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సాధారణ, శస్త్ర చికిత్సల ప్రసవాలతో పాటు ఇతర వైద్య సేవలకు తీసుకునే ఫీజుల వివరాలతో ఆయా వైద్యశాలలలో బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిరుపేద ప్రజలు వైద్యం కోసం తమ ఆసుపత్రులకు వచ్చినప్పుడు ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు మానవతా దృక్పథంతో వారికి తక్కువ డబ్బులతో చికిత్స అందజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఆసుపత్రుల్లో బయోమెడికల్ వేస్టేజీ నిర్వహణ పకడ్బందీగా ఉండాలని, వైద్యశాలల పరిసరాలు పరిశుభ్రతతో ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. టీబి స్క్రీనింగ్ లో జోగులాంబ గద్వాల జిల్లా వెనుకబడిందని, క్షయ రోగులకు ప్రభుత్వం నుంచి అందే సహకారాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ కార్యక్రమాలన్నింటిలోనూ ప్రైవేట్ వైద్యశాలల యాజమాన్యాలు కూడా పాలుపంచుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి వివరించారు. అనంతరం సేఫ్ మదర్ హుడ్, గృహ ఆధారిత నవజాత శిశు సంరక్షణ, తదితర అంశాలపై ముద్రించిన గోడపత్రికలను జిల్లా కలెక్టర్ సంబంధిత వైద్యాధికారులతో కలిసి విడుదల చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు ఇందిర, ప్రోగ్రాం అధికారులు ప్రసూన రాణి, రాజు, ఇతర వైద్యాధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం ప్రజలకు ఎంతో మేలు





**దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్**

**కొత్తకోట, ఏప్రిల్ 8(ప్రభాత ఉదయం)**

మున్సిపల్ పరిధిలో ఉన్న రీటైర్డ్ ఎంప్లాయిస్ కార్యాలయంలో, రీటైర్డ్ ఎంప్లాయిస్ ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి ఎమ్మెల్యేజి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజా సేవలో రిటైర్డ్ ఉద్యోగుల భాగస్వామ్యం అభినందనీయమని మేడి విజన్ కంటి వైద్యశాల నుండి నిపుణులైన వైద్యులతో కంటి పరీక్షలు చేయించడం అవసరమైతే మేడి విజన్ కంటి ఆసుపత్రి లో ట్రాన్స్పోర్ట్ ఖర్చు భరించి కంటి ఆపరేషన్ చేయించడం మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యంగా బీద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమని, సమాజానికి సేవ చేయాలనే రిటైర్డ్ ఉద్యోగుల ఆలోచన అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరగాలని ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తకోట మున్సిపల్ చైర్మన్ పి. అరుణ శ్రీనివాస్ , మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లవి కృష్ణారెడ్డి , కొత్తకోట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతులపల్లి శ్రీనివాస్ , జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శులు, పాపయ్యగారి కృష్ణారెడ్డి , నారామోన్ బోయేజ్ , కొత్తకోట మున్సిపల్ కమిషనర్ సైదయ్య , జిల్లా రైతు నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి , కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

# వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌పై 30మంది బిహార్ గ్యాంగ్ రాళ్ల దాడి..

### సినీఫక్కీలో పోలీసుల చేజింగ్.. 30 మంది బిహార్ గ్యాంగ్ పోలీసులపై రౌండప్ చేసి తిరగబడ్డారు

### ఇద్దరు మహిళ దొంగలు పోలీసులకు చిక్కారు

**శంషాబాద్,ఏప్రిల్08(ప్రభాత ఉదయం)**



వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌పై శంషాబాద్ సమీపంలోని తిమ్మాపూర్ వద్ద 30మంది గ్యాంగ్ రాళ్ల దాడికి తెగబడింది.గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు అప్రమత్తమై వారిని పట్టుకోవడానకి తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ సమీపంలో వెంకటాద్రిఎక్స్‌ప్రెస్ లక్ష్యంగా దుండగులు రాళ్లతో దాడికి తెగబడ్డారు.గస్తీలో ఉన్న పోలీసులు అప్రమత్తమవ్వడంతో దుండుగులుపారిపోయారు.ఈ క్రమంలో వారిని పట్టుకునేందుకు సినీఫక్కీలో పోలీసులు చేజింగ్ చేశారు.కానీ 30 మంది గ్యాంగ్ తప్పించుకుని వెళ్లింది.అయితే గ్యాంగ్‌లోని ఇద్దరు మహిళలు మాత్రం పట్టుబడ్డారు.వివరాల్లోకి వెళితే..సికింద్రాబాద్ నుంచి తిరుపతి బయల్దేరిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మంగళవారం అర్ధరాత్రి తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ దాటుతున్న సమయంలో ట్రాక్ పక్కన 30మంది గ్యాంగ్ మాటు వేసి ఒక్కసారిగా రాళ్ల వర్షం కురిపించింది.కిటికీలు,బోగీలకు రాళ్లు తగలడంతో ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. సరిగ్గా అదే సమయంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు ఆగుంపును గమనించి అడ్డుకునే ప్రయత్నం చేశారు.

**పోలీసులపైనే ఎదురుదాడి..**

గ్యాంగ్‌ను పట్టుకునేందుకు పోలీసులు యత్నించగా.. సుమారు 30మంది గుంపు పోలీసులనే రౌండప్ చేసి దాడికి యత్నించారు.పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అదనపు బలగాల సాయం కోరారు. దీంతో దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ క్రమంలో వారిని కిలోమీటర్ల మేర ఛేజ్ చేశారు.కానీ నందిగామ మండలంలోని పాత జాతీయ రహదారి పక్కనే ఉన్న ఎన్‌సీఎల్ వెంచర్ గుండా పరుగులు తీసి చీకట్లో తప్పించుకున్నారు.కానీ ఇద్దరు మహిళలు మాత్రం పోలీసులకు చిక్కారు.వారిని బిహార్,ఒడిశా,రాజస్థాన్‌కు చెందిన ముఠాలుగా పోలీసులు అనుమానిస్తున్నారు.

**విచారణలో పొంతన లేని సమాధానాలు..**

అరెస్టయిన ఆ ఇద్దరు మహిళలను విచారించగా, తాము రుద్రాక్ష మాలలు అమ్ముకోవడానికి వచ్చామని చెబుతున్నారు.అయితే,అర్ధరాత్రి వేళ రైలుపై దాడికి గల కారణాలపై వారు సరైన వివరణ ఇవ్వడం లేదని,వారి వేషధారణ,ప్రవర్తనపై పోలీసులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వీరంతా పక్కా ప్రణాళికతోనే రైళ్లను లక్ష్యంగా చేసుకున్నారా.? అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది. పరారైన ఆ 30మంది గుంపు కోసం పోలీసులు రాత్రంతా వెంచర్లలో గాలింపు చర్యలు చేపట్టారు.

రాజస్థానీ వేషధారణలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నందిగామ, తిమ్మాపూర్ పరిసర గ్రామాల్లోని ప్రజలు అపరిచితులకు ఆశ్రయం ఇవ్వకూడదన్నారు రైల్వే ట్రాక్‌ల సమీపంలో అనుమానిత కదలికలు ఉంటే డయల్ 100కి కాల్ చేయాలని కోరారు. ప్రస్తుతం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు ముమ్మరం చేశారని, ఈ ముఠా వెనుక ఏదైనా పెద్ద కుట్ర ఉందా లేదా వీరు దొంగతనాల కోసం ఇలా చేస్తున్నారా అనేది తేలాల్సి ఉంది.



## ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 8(ప్రభాత ఉదయం)**

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోడౌన్ ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల నెలవారి సాధారణ తనిఖీలో భాగంగా బుధవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి సూచించారు. సందర్శనలో భాగంగా తనిఖీ రిజిస్టర్ లో కలెక్టర్ సంతకాలు చేశారు. ఈ తనిఖీలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మంజుల, గద్వాల తహసీల్దార్ హరికృష్ణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## బయోనెస్ట్ కో-ఇన్క్యుబేషన్ కార్యక్రమంలో భాగంగా త్రైపాక్షిక ఒప్పందం సంతకం

**రాజేంద్రనగర్,ఏప్రిల్08(ప్రభాత ఉదయం)**

బయోనెస్ట్ కో-ఇన్క్యుబేషన్ కార్యక్రమంలో భాగంగా ఏ-ఐడియా,ఐసీఏఆర్-నార్మ్,ఐసీఏఆర్-ఐఐఆర్ఆర్,వెంటస్ బయో సొల్యూషన్స్,వీఎస్‌డీఎస్ ల మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది.ఈ మేరకు ఆయా సంస్థల ప్రతినిధులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.ఈ త్రైపాక్షిక ఒప్పంద కార్యక్రమం హైదరాబాద్‌లోని ఐసీఏఆర్-నార్మ్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమం వ్యవసాయ-జీవసాంకేతిక రంగంలో పరిశోధనా సంస్థలు,స్టార్టప్‌ల మధ్య సహకారాన్ని బలోపేతం చేసే ముఖ్యమైన అడుగుగా నిలిచిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...బయోనెస్ట్ ఇన్క్యుబేషన్ కార్యక్రమం లక్ష్యాలు,ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఐసిఎఆర్-ఐఐఆర్ఆర్ సీనియర్ సైంటిస్ట్ డా.కళ్యాణి,ఎం.బర్బడికర్ స్టార్టప్ ఎంపిక ప్రక్రియపై సంక్షిప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఏ-ఐడియా సీఈఓ,ఐసీఏఆర్-నార్మ్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ రంజిత్ కుమార్,ఏ-ఐడియా అధ్యక్షుడు,ఐసీఏఆర్-నార్మ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్,ఐసీఏఆర్-ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ రమణ్ మీనాక్షి సుందరం తదితరులు,ప్రముఖులు పాల్గొన్నారు.





# గద్వాల జిల్లా తోలుబొమ్మల కళాకారులు

## హైదరాబాద్ రవీంద్ర భారతిలో ప్రదర్శన

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 8(ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని రవీంద్ర భారతి వేదికగా "ప్రజా కళ" 99 రోజుల సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం మన జిల్లాకు చెందిన తోలుబొమ్మల కళాకారులు ప్రదర్శన ఇవ్వడం జరిగింది. అతి ప్రాచీన కళారూపం అయిన ఈ తోలుబొమ్మలాట ప్రదర్శన చూసి రాష్ట్రం నలుమూలల నుండి విచ్చేసిన ప్రేక్షకులు లితెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఎంతగానో మెచ్చుకున్నారు. అంతరించిపోతున్న ఈ కళారూపాన్ని ఇంకా నమ్ముకుని ప్రదర్శన ఇవ్వడం ఎంతో గొప్పగా అభినందించదగ్గ విషయమని, ఇటువంటి కళాకారులను ప్రోత్సహించడం ప్రభుత్వం , సమాజం యొక్క బాధ్యత అని గుర్తుచేశారు ఈ సందర్భంగా తోలుబొమ్మల కళాకారులు బొప్పల శ్రీనివాస్ అతని బృందాన్ని శాలువాతో సత్కరించి సర్టిఫికెట్స్ అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాకారులు లక్ష్మన్న, గోవిందమ్మ, వీరేష్, పద్మమ్మ, వెంకటేష్, పెద్ద నర్సింహులు , ఎస్ నర్సింహులు, ఎస్ వీరేష్ , సంకాపురం తిమ్మప్ప, నర్మద, శాంతి , తదితర కళాకారులు పాల్గొన్నారు..




## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం: ఎమ్మెల్యే జిఎంఆర్

### నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**కొత్తకోట ఏప్రిల్ 8(ప్రభాత ఉదయం)**

మదనపురం మార్కెట్ యార్డ్ లో 9 లక్షల నిధులతో నిర్మించిన హమాలి సంఘం విశ్రాంతి భవనాన్ని ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అదేవిధంగా 30 లక్షల నిధులతో ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ గోదాం భవన నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ... గత పదేళ్లు అధికారంలో ఉండి బిఆర్ఎస్ ప్రభుత్వం హమాలీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, నిరంతరం చమటోడ్చే హమాలీల కష్టాలను గుర్తించి, వారు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా నేడు హమాలీల విశ్రాంతి భవనాన్ని ప్రారంభించుకున్నామని అన్నారు.తదనంతరం పోషణ్ ట్రాకర్ యాప్ ద్వారా గర్భిణీలు, బాలింతలు, పిల్లల వివరాలను రియల్-టైమ్‌లో అప్‌డేట్ చేయడానికి, పౌష్టికాహార పర్యవేక్షణను మెరుగుపరచడానికి వీలుగా అంగన్‌వాడీ వర్కర్లకు ఆధునిక 5+ స్మార్ట్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లె పాగు ప్రశాంత్ , వైస్ ఛైర్మెన్ తిరుపతి రెడ్డి , మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు మదనపురం మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

**పెబ్బేర్, ఏప్రిల్ 8(ప్రభాత ఉదయం)**

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం శాఖాపూర్ (వై) గ్రామంలో కదుకుంట్ల మన్నెమ్మ తిరుపతయ్య దంపతుల కుమారుడు కేశవర్ధన్ నాయుడు ,భారతి వివాహ వేడుకలకు జరిగాయి. ఈ వివాహ వేడుకల్లో సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి , రామకృష్ణాపురం గ్రామ సర్పంచ్ ఎం శ్రీనివాసులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మూలమల్ల యుగంధర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి సభ్యులు గులాబీ గోవిందు ఉప సర్పంచ్ తాహెర్ నాయకులు కావాలి జగతి, వహీద్, బి జయరాజు, టైలర్ కృష్ణ, మున్నూరు శివశంకర్, భరత సింహ, బి బుచ్చన్న నాయుడు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.




విద్యుత్ సర్కిల్ కార్యాలయం ముందు సమ్మెకు దిగిన ఆర్టిజన్లు

## విద్యుత్ ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలి

**మెహదీపట్నం, ఏప్రిల్ 8(ప్రభాత ఉదయం)**

తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ల ఎంప్లాయిస్ జెంట్ యాక్షన్ ఆధ్వర్యంలో తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేపట్టారు. బుధవారం మెహిదీపట్నంలోని రాజేంద్రనగర్, సైబర్ సిటీ విద్యుత్ ఎస్ ఈ కార్యాలయం ముందు విద్యుత్ ఆర్టిజన్ల జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన నిరవదిక సమ్మెలో సైబర్సిటీ, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ ఆర్టిజన్లు మాట్లాడుతూ.. తాము న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తున్నామని యాజమాన్యం సానుకూలంగా స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## అమెజాన్‌లో భారీగా ఉద్యోగుల తొలగింపు

### ప్రచారాన్ని ఖండించిన అమెజాన్ సంస్థ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 8(ప్రభాత ఉదయం)**

ముచ్చటగా మూడో సారి భారీగా ఉద్యోగాల కోతకు ప్రముఖ ఇ కామర్స్ సంస్థ అమెజాన్ ప్రణాళికలు సిద్ధం చేస్తుందంటూ ఆన్ ఫోరమ్స్, టెక్ పోర్టల్స్ వేదికగా జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే రెండు దశల్లో భారీగా ఉద్యోగులను కొలువుల నుంచి ఈ సంస్థ తొలగించింది. తాజాగా ఈ ఏడాది మే మాసంలో మళ్లీ భారీగా ఉద్యోగులను ఉద్యోగాల నుంచి తొలగిస్తుందంటూ ప్రచారం జరుగుతుంది. దీంతో ఆ సంస్థ ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. ఈ నేపథ్యంలో అమెజాన్ తాజాగా స్పందించింది. ఈ ప్రచారాన్ని అమెజాన్ ఖండించింది. ఈ ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదని ప్రకటించింది. చైనాకు చెందిన టెక్ పోర్టల్ లీ ఫెంగ్ నెట్‌వర్క్ సైతం ఈ వార్తను ప్రచురించింది.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608